ప్రజాశక్తి

శుక్రవారం 13 జూన్ 2025 8 పేజీలు





గుంటూరు పల్నాడు

అమ్మఒడి బాటలోనే తల్లికి వందనం

- ఆరెంచల నిబంధనలు తప్పనిసరి
- పాఠశాలల నిర్వహణకు రూ.2 వేలు మినహాయింపు
- తల్లుల ఖాతాల్లో వచ్చేనెల 5న రూ.13 వేలు జమ
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఒకటి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు తల్లికి వందనం పథకం అమలుకు గురువారం ఎట్టకేలకు మార్గదర్శకాలు విడుదల అయ్యాయి. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే వైసిపి హాఅవంలో అమలు చేసిన అమ్మఒడికి ఉన్న నిబంధనలను కూటమి ప్రభుత్వం కూడా అమలు చేయనుంది. గతంలో ఉన్న ఆరెంచల ఆంక్షలు ఇప్పుడు కూడా అమలు కానున్నాయి. విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఒక్కొక్క విద్యార్థికి రూ.15 వేలు చొప్పున వాస్తవంగా గురువారమే నిధులు జమ అవుతున్నట్టుగా ప్రభుత్వ ప్రకటనలు వున్నాయి. అయితే తల్లికి వందనం పథకంకు సంబంధించిన రాష్ట్ర స్థాయిలో ఒక ఖాతాకు నిధులను కేటాయిస్తూ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేసేందుకు పలు మార్గదర్శకాలను రూపొందిస్తూ జివో 26ను ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో నిధుల కోసం మరో మూడు వారాలు ఆగాల్సిందేనని తల్లిదండ్రులు నిరాశకు గురయ్యారు.

గతంలో వైసిపి ప్రభుత్వం తొలి ఏడాది



2020 జనవరి లో ఒక్క విద్యార్థికి రూ. 14 వేలు,ఆ తరువాత మూడేళ్లు రూ.13 వేలు చొప్పున ఇవ్వగా కూటమి ప్రభుత్వం దీనినే ప్రమాణికంగా తీసుకుని ఒక్కో విద్యార్థికి రూ.13 వేలు జమ చేసేందుకు ఉత్తర్వులు ఇచ్చింది. ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు ఈ పథకం వర్తింప చేయనున్నారు. విద్యార్థికి రూ.15 వేలు కాకుండా రూ. 2 వేలు పాఠశాలల నిర్వహణ కింద మినహాయించి రూ.13 వేలు జమ చేయనున్నారు. ప్రస్తుతం ఇచ్చే తల్లికి వందనం పథకం ప్రస్తుత విద్యా సంవత్సరం 2025-26కి సంబంధించినవేనని ఉత్తర్వుల్లో తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 75శాతం హాజరు ఉన్న వారికి వచ్చే విద్యా సంవత్సరంలో ఈ పథకానికి అర్హులుగా పరిగణిస్తారు. బియ్యం కార్డు తప్పని సరిగా ఉండాలి. ఈ మేరకు పాఠశాలల ప్రిన్సిపల్స్,

2లో



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు అచ్చెన్నాయుడు, చంద్రశేఖర్

పసుపు పంట దగ్ధం ఘటనలో బాధిత రైతులకు

నెలాఖరులోగా పరిహారం

- క్వింటాళ్‌కు రూ.7 వేలు చొప్పున బీమా సొమ్ము అందిస్తాం
- శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో ప్రమాదంపై మంత్రులు అచ్చెన్నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్ష
- రైతుల సమస్యలను మంత్రులకు వివరించిన రైతు సంఘం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో సంభవించిన అగ్ని ప్రమాదం వల్ల పంట నష్టపోయిన పసుపు రైతులకు ఈ నెల చివరి నాటికి నష్టపరిహారం అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. బాధిత రైతులు, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులు, మార్కెటింగ్ శాఖ అధికారులతో గుంటూరు నగరం చుట్టుగుంటలోని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్

2లో



పనులు జరుగుతున్న ప్రదేశంలో బైటాయించిన భూములిచ్చిన రైతులు

న్యాయమైన పరిహారం కోసం రైతుల ఆందోళన

- జాతీయ రహదారి నిర్మాణ పనుల వద్ద బైటాయింపు
- మరో 20 శాతం కలిపి ఇప్పిస్తామని ఎమ్మెల్యే హామీ

ప్రజాశక్తి - రెంటచింతల

167 ఎడి జాతీయ రహదారికి సంబంధించి బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన తమకు పరిహారంలో అన్యాయం జరిగిందని బాధిత రైతులు ఆందోళన చేపట్టారు. రహదారి నిర్మాణం వద్ద గురువారం బైటాయించి పనులను అడ్డుకున్నారు. తీసుకున్న భూముల్లో నర్సరీ నిర్వాహకులకు ఏకరాకు రూ.1.37 కోట్లు చెప్పున పరిహారం ఇచ్చారని, తమకు మాత్రం రూ.38.20 లక్షలే ఇస్తున్నారని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. తామంతా చిన్న సన్నకారు రైతులమని, నష్టపరిహారాన్ని పెంచకుంటే పనులను జరగనివ్వబోమని స్పష్టం చేశారు. మార్కెట్ విలువప్రకారం ఎకరాకు రూ.రెండు కోట్లు చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విషయం తెలిసిన ఎస్ఐ సిహెచ్.నాగార్జున పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. అనంతరం రైతులతో ఎస్ఐతోపాటు తహశీల్ధార్ మేరీ కనకం, ఆర్ఐ పి.రామకృష్ణ జాతీయ రహదారి అధికారులు చర్చించడంతో ఆందోళన సద్దుమణిగింది.

మరో 20 శాతం ఇప్పిస్తాం : ఎమ్మెల్యే

ఇదిలా ఉండగా రైతుల ఆందోళన సమయంలో ఆటుగా విజయవాడ వెళు_న్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి రైతుల ఆందోళనను గమనించి అక్కడికి వెళ్లి రైతులతో మాట్లాడి సమస్య తెలుసుకున్నారు. తహశీల్ధార్‌తోనూ చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం ఎకరాకు ఇస్తున్న రూ.38.20 పరిహారానికి మరో 20 శాతం కలిపి ఇప్పిస్తామని చెప్పారు. దీనిపై కలెక్టర్‌తోనూ మాట్లాడామన్నారు.



కమిషనర్‌కు సమ్మె నోటీసు అందచేస్తున్న యూనియన్ నాయకులు

20వ తేదీ తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకి

కమిషనర్‌కు ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ నోటీసు

ప్రజాశక్తి-గుంటూరు

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీవో 36 ప్రకారం జీతాలు పెంచాలని, గత సమ్మె సందర్భంగా ప్రభుత్వం మున్సిపల్ కార్మిక సంఘాలతో చేసుకున్న ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేసింది. ఈ డిమాండ్లపై ఈనెల 20వ తేదీ తర్వాత ఎప్పుడైనా రాష్ట్రవ్యాప్తంగా

2లో

విద్యార్థులకు ఇకపై నాణ్యమైన బియ్యం

- పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్‌కు సరఫరా
- గుంటూరు జిల్లాకు 45 టన్నుల కేటాయింపు

ప్రజాశక్తి-గుంటూరు



హాస్టల్స్, స్కూల్స్‌కు సరఫరా చేస్తున్న బియ్యం బ్యాగ్‌తో జేసీ

విద్యార్థులకు సమతుల్యమైన పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో, వసతి గృహాలకు నాణ్యమైన ఫైన్ వెరైటీ బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో మధ్యాహ్న భోజనంకు, వసతి గృహాలకు పౌర సరఫరాల శాఖ ద్వారా నాణ్యమైన ఫైన్ వెరైటీ బియ్యం సరఫరాపై కలెక్టరేట్‌లో గురువారం

2లో

వార్తలు లోపలి పేజీల్లో





కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఆయా పార్టీల శ్రేణులు భారీగా విజయోత్సవాలు నిర్వహించాయి. ఆయా కార్యక్రమాల్లో మంత్రులతోపాటు ఎమ్మెల్యేలు, కూటమి పార్టీల నాయకులు హాజరయ్యారు. పలుచోట్ల కేక్‌లు కట్‌చేయడంతోపాటు ర్యాలీలు నిర్వహించారు. ఇందులో భాగంగా కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్తిపాడు వేడుకల్లో పాల్గొనగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట ర్యాలీలో ఎమ్మెల్యే అరవిందబాబుతోపాటు ఏపీ టెక్నాలజీస్ సర్వీసెస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు.

కేంద్ర పథకాల్లో గత ప్రభుత్వం అక్రమాలు

వైసిపిపై కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ధ్వజం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గత ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అనేక అక్రమాలు జరిగాయని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆరోపించారు. గుంటూరులో తూర్పు ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ కేంద్ర ఆడిట్‌లో వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలు వెలుగుచూశాయన్నారు. కేంద్ర పథకాలు అమలు చేయకుండా నిధులు వినియోగించుకోవడం వల్ల ఈ నిధులను తిరిగి చెల్లించాలని కేంద్రం అడుగుతోందని, ఇప్పటికే రూ.250 కోట్లు కేంద్రానికి చెల్లించామని అన్నారు. అప్పటి ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజనీ కంపెనీల నుంచి 2 శాతం కమీషన్ అడిగారని ఆరోపించారు. 2014-19 సమయంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా 500 పనులను చేస్తామని టిడిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించిందని, అందులో 55 పనులను కూడా పూర్తి చేసిందని చెప్పారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం అదనంగా మరో 80 పనులను పూర్తి చేశామని కేంద్రానికి బిల్లులు సమర్పించి నిధులు స్వాహా చేశారన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆడిట్ నిర్వహించగా, వైసిపి ప్రభుత్వం అసలు ఆ 80 పనులను జరగలేదని నకిలీ బిల్లులను సమర్పించి బిల్లులు వసూలు చేస్తుందని తేల్చారని చెప్పారు. ఇది వాస్తవమని, అబద్ధం అని నిరూపించే ధైర్యం ఉంటే వైసిపి నుంచి ఏ నాయకులైనా రావచ్చని, తాను డిబేట్ చేసి అసలు వాస్తవాలు ప్రజలకు తెలియజేస్తానని సవాల్ విసిరారు.



గుంటూరులో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో మౌలిక సదుపాయలు కల్పిస్తామన్నారు. జిజిహెచ్‌లో రూ.30 కోట్లతో పాటు కడప, కాకినాడలో కలిపి రూ.100 కోట్లతో మూడు రేడియో థెరపీ ఎక్విప్మెంట్ తెస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ సజీల, టిడిపి నాయకులు డేగల ప్రభాకర్, దాసరి రాజా మాస్టారు, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇకపై నాణ్యమైన బియ్యం

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షించిన ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలు, ఇంటర్ కళాశాలలు, వసతి గృహాలు పున:ప్రారంభించే జూన్ 12వ తేది నుంచి విద్యార్థుల భోజనానికి అవసరమైన నాణ్యమైన ఫైన్ క్వాలిటీ బియ్యాన్ని సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గత మూడు నెలలుగా పౌర సరఫరాల శాఖ, పౌర సరఫరాల కార్పొరేషన్ రబీలో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లులలో సిఎంఆర్ చేయించి, వాటిని బఫర్ గౌడన్లలో నిల్వచేసి, పాఠశాలలకు పంపిణీకి వీలుగా తిరిగి వాటిని 25 కేజీల బస్తాలుగా రీ ప్యాక్‌చేసి జూన్ 12వ తేది నాటికి ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్ కళాశాలలు, వసతి గృహాలకు చేరవేశామని వివరించారు. జిల్లాలో 1072 పాఠశాలలు, 68 హాస్టల్స్‌కు అవసరమైన 25 కేజీల 9,693 రైస్ బ్యాగ్స్‌ను సరఫరా చేశామని, బియ్యం దుర్వినియోగం కాకుండా బస్తాలపై ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేశామని, ఈ క్యూర్ కోడ్‌తో బియ్యం తీసుకున్న హెచ్‌ఎం సంబంధిత ఫొటోను అధికారులకు అప్‌లోడ్ చేస్తేనే పాఠశాలకు అందినట్టు రికార్డు అవుతుందని, దీనివల్ల అవకతవకలు అస్కారం ఉండదని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలోని పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం అక్షయ పాత్ర ద్వారా జరుగుతున్నందున, నేరుగా అక్షయపాత్ర వారికే ఫైన్ వెరైటీ బియ్యాన్ని సరఫరా చేశామని, వారి కిచెన్‌లోనే భోజనం తయారు చేసి విద్యార్థులకు అందిస్తారని తెలిపారు. బియ్యంతోపాటు రాగి పిండిని కూడా సరఫరా చేశామన్నారు. పాఠశాలలకు, వసతి గహాలకు అందించిన ఫైన్ క్వాలిటీ బియ్యం దుర్వినియోగం కాకుండా పాఠశాల కమిటీలతో పాటు, విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 45 మెట్రిక్ టన్నుల ఫైన్ క్వాలిటీ బియ్యం సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. బియ్యాన్ని దారిమళ్లిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యాశాఖ అధికారులు కూడా క్షేత్రస్థాయిలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ జి.లక్ష్మీ పాల్గొన్నారు.

శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి భూములు కౌలుకు 17న వేలం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

తాడేపల్లి మండల పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం భూములు కౌలుకు తీసుకునే కౌలుదారులు ఈనెల 17వ తేదీ కుంచనపల్లి గ్రామంలోని దేవస్థానం ఆవరణంలో ఉదయం 10 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి గురువారం తెలిపారు. సర్వేనెంబర్ 91 (15 ఎ) 6.35 ఎకరాలు భూమి 2025-2026 2027-2028 అనగా మూడు సంవత్సరాలు మాత్రమే వేలం ద్వారా కౌలు భూమిని పాడుకున్న వారికి హక్కులుంటాయని తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ఎకరానికి రూ.18 వేల డిపాజిట్ తో పాటుగా, ఆధార్ కార్డు జిరాక్స్‌ను డిపాజిట్ చెల్లించే సమయంలో ఇవ్వాలన్నారు. వేలం కాల పరిమితి 31-3-2028 నాటికి నోటీసుతో సంబంధం లేకుండా దేవస్థానం వారు స్వాధీనం చేసుకుంటారని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు కార్యనిర్వాహణాధికారి సెల్ : 9704264004కు సంప్రదించాలని సూచించారు.

అమ్మవారి ఆలయానికి పెరిగిన ఆదాయం

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని కంఠంరాజు కొండూరు గ్రామ శివారులలో ఉన్న శ్రీ మహంకాళ అమ్మవారి ఆలయ పరిధిలోని కొట్లకు గురువారం వేలం నిర్వహించగా గతేడాదికంటే రూ.17 లక్షల 60 వేల 274 ఆదాయం పెరిగింది. గత సంవత్సరం కొబ్బరి చిప్పలు, గ్యాస్ పొయ్యి, పార్కింగ్, చీరలు, జాకెట్లు, వంట సామాన్లు, కోళ్లు, మేకలు కోయిటకు రూ.32 లక్షల 77 వేల ఆదాయం రాగా ఈ సంవత్సరం రూ.49 లక్షల 55 వేల ఆదాయం వచ్చింది. కొట్లకు గత సంవత్సరం రూ.2 లక్షల 5825లు, ఈ సంవత్సరం రూ.2 లక్షల 68 వేల 99 ఆదాయం వచ్చింది.

అమ్మఒడి బాటలోనే తల్లికి వందనం

(మొదటి పేజీ తరువాయి)

హెచ్‌ఎంలు విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి. విద్యార్థులు, వారి తల్లి, తండ్రి లేక సంరక్షకుల ఆధార్ నంబర్లు చెల్లుబాటులో ఉండాలి. కుటుంబ ఆదాయం నెలకు గ్రామాల్లో రూ.10 వేలు, పట్టణాల్లో రూ.12 వేలు మించి ఉండరాదు. పట్టణాల్లో 1000 చదరపు అడుగులకు మించిన విస్తీర్ణంలో ఇల్లు ఉండకూడదు. భూములు మాగాణి అయితే 3 ఎకరాలు, మెట్ట 10 ఎకరాలకు మించి ఉండరాదు. ఇంట్లో ఎవ్వరికీ నాలుగు చక్రాల వాహనం ఉండకూడదు. సరాసరి నెలకు 300 యూనిట్లకు మించి కరెంటు వినియోగం ఉండరాదు. ఆదాయం పన్ను చెల్లించేవారు ఈ పథకానికి అనర్హులుగా పేర్కొన్నారు. ఇప్పటికే ఫీజు రీయింబర్స్‌మెంట్ సదుపాయము ఉన్న (ఇంజినీరింగ్, పాలిటెక్నిక, ట్రిపుల్ ఐటి చదివివే వారు) తల్లులు అనర్హులుగా పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరమునకు 1నుండి 12 తరగతులలో ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియ పూర్తయిన తర్వాతనే ఈ ఆర్థిక సహాయం పరిశీలిస్తారు. ఈనెల 28 వరకు అర్హులైన తల్లుల, తండ్రుల విద్యార్థుల జాబితాలను తయారు చేసి 30న గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శించాలి. విద్యార్థులు తమపేర్లను ఆయా పాఠశాలల్లో నమోదు చేసుకుంటేనే వారికి తల్లికి వందనం వర్తిస్తుందన్నారు. జులై 5న తల్లికి వందనం పేరుతో ఆర్థిక సహాయం తల్లుల బ్యాంకు ఖాతాలకు జమ అవుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వైసిపి ప్రభుత్వం హయాంలో ఉమ్మడి జిల్లాలో 4.88 లక్షల మంది విద్యార్థులకు అమ్మఒడి పథకం వర్తింప చేశారు. ఐదేళ్ల కాలంలో ఈ సంఖ్య కొంత మేరకు తగ్గుతూ వచ్చింది. చివరి సంవత్సరం 4.30 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.13 వేలు చొప్పున జమ అయ్యాయి. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో గుంటూరు జిల్లాలో మొత్తం 2,97,993 మంది విద్యార్థులు చదివారు. పల్నాడు జిల్లాలో 3,00,961 మంది విద్యార్థులు ఒకటి నుంచి 10 వరకు చదివినట్టు అధికారులు తెలిపారు. వీరిలో ఒకటో తరగతికి ఈ ఏడాది కొత్త చేరే వారు, టెన్త్ నుంచి ఇంటర్ ఫస్టు ఇయర్ చదివే వారి పేర్లు కొత్తగా నమోదు చేయాల్సి ఉన్నందున నిధుల జమకు కొత్త షెడ్యూలు ప్రకటించినట్టు అధికారులు అభిప్రాయపడుతున్నారు.

20వ తేదీ తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకి

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు సమ్మెలోకి వెళ్ళనున్నట్లు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు ప్రకటించారు. ఈ మేరకు నగర కమిషనర్ పులి శ్రీనివాసులుకు యూనియన్ నాయకులు సమ్మె నోటీసును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ముత్యాలరావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీతాలు పెంచకుండా అన్యాయం చేసిందని, టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా ఇంతవరకూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల జీతాల పెంపుదలకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, సిడిఎంఎ, మున్సిపల్ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇటీవల మున్సిపల్ కార్మిక సంఘాలతో జరిపిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయని అన్నారు. మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల జీతాలను వెంటనే పెంచి సమ్మె నివారించాలని కోరారు. సమ్మె నోటీసు అందజేసిన వారిలో యూనియన్ ఇంజినీరింగ్ విభాగం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసరావు, నాయకులు పి.పూర్ణచంద్రరావు, షేక్ రసూల్, నరసింహారావు, షేక్ గౌస్ ఉన్నారు.

తుళ్లూరు గ్రంథాలలయ అధికారిగా భాగ్యలత

ప్రజాశక్తి - తుళ్లూరు : స్థానిక శాఖా గ్రంథాలయాధికారిగా భాగ్యలత గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేస్తున్న టి.గిరిధర్ కుమార్ ఏటుకూరుకు బదిలీ అయ్యారు. గ్రామ ప్రజలు గ్రంథాలయ సేవలను సద్వినియోగించుకోవాలని భాగ్యలత కోరారు.

పెనుమాకలో సిపిఐ కార్యకర్త మృతి

ప్రజాశక్తి - తాడేపల్లి : పెనుమాక గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త బండ్ల మూడి రాంబాబు (75) అంత్యక్రియలు గురువారం నిర్వహించారు. భౌతికకాయంపై సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ ఎర్రజెండాను కప్పి నివాళులర్పించి మాట్లాడారు. నాయకులు కెవివి ప్రసాద్, చిన్ని తిరుపతయ్య, వై.వెంకటేశ్వరరావు, ఎ.ప్రభాకర్, జె.జాన్‌బాబు, పి.నాగేశ్వరరావు, బి.మోహన్రావు, కె.కాశయ్య ఉన్నారు.

నెలాఖరులోగా పరిహారం

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలో వారు గురువారం సమావేశమయ్యారు. బాధిత రైతుల కమిటీ నాయరకులు ములగా శివసాంబిరెడ్డి, వేములపల్లి వెంకట్రామయ్య పలు సమస్యలను మంత్రుల దృష్టికి తెచ్చారు. రైతులకు పరిహారం అందించడంలో ఇప్పటికే తీవ్ర జాప్యమైందని, రైతులు అప్పుల బాధలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొత్త పంటలు వేసేందుకు పెట్టుబడులు లేక అప్పుల వారి తాకిడి తట్టుకోలేక క్షోభకు గురవుతున్నారని వివరించారు. గతేడాది జులై 10న జరిగిన ఒప్పందం ప్రకారం వెంటనే పరిహారం ఇవ్వాలన్నారు.

మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీకి న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి ప్రమాద బీమా సొమ్ము రావాల్సి ఉందన్నారు. మొదటి ప్రాధాన్యతగా కోల్డ్ స్టోరేజ్‌లో పసుపు నిల్వచేసిన రైతులకు నగదు అందించేలా చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే ఇన్సూరెన్స్ కంపెనీకి అవసరమైన అన్ని డాక్యుమెంట్లు అందించామని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున పలుమార్లు కేంద్ర మంత్రులు, జిల్లా యంత్రాంగం ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులతో చర్చించామని వివరించారు. వారంలోపు ప్రమాద బీమాను కంపెనీ మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. మరోమారు కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుతో, పెమ్మసాని చంద్రశేఖర్‌తో ఇన్సూరెన్స్ కంపెనీ సీఎండీతో మాట్లాడి త్వరలోనే బీమా నగదు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. బీమా పరిహారం నగదు మంజూరయ్యే నాటికి కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులు గతేడాది జులై 10న విజయవాడ మార్క్‌ఫెడ్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో చేసుకొన్న ఒప్పంద ప్రకారం క్వింటాళ్ పసుపున రూ.7 వేలు చొప్పున బాధిత రైతులకు పరిహారం అందించేందుకు వీలుగా అవసరమైన నగదును సమకూర్చుకోవాలని ఆదేశించారు. బాధిత రైతులకు నష్టపరిహారంగా అందించే నగదు వివరాలను తెలియజేస్తూ స్లిప్పులను వెంటనే అందించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. కోల్డ్ స్టోరేజ్‌కి చెందిన హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంకు ఖాతాలో బీమా పరిహార నగదు జమ అవుతున్నందున ముందుగానే సంబంధిత బ్యాంక్ అధికారులతో మాట్లాడి పరిహారం నగదు జమవ్వగానే రైతులకు అందించే వీలుగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ప్రమాదవశాత్తు కోల్డ్ స్టోరేజీల్లో అగ్ని ప్రమాదం సంభవిస్తే సత్వరమే పరిహారం సొమ్ము బాధిత రైతులకు అందించేలా ఇన్సూరెన్స్ కంపెనీలు చర్యలు తీసుకోవాలన్నారు. కోల్డ్ స్టోరేజీలో అగ్ని ప్రమాదాలు అరికట్టేందుకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులు సరుకులను కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసినప్పుడు నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం ఇన్సూరెన్స్‌లు చెల్లింపులు చేస్తే అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు నష్టపరిహారం అందించేందుకు వీలు ఉంటుందని అవగాహన కల్పించాలన్నారు. బీమా నగదు పరిహారం అందిన వెంటనే జూన్ చివరి నాటికి కచ్చితంగా అగ్ని ప్రమాదం కారణంగా నష్టం జరిగిన 294 మంది పసుపు రైతులకు నష్టపరిహారం నగదు చెక్కులను అందిస్తామన్నారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ న్యూ ఇండియా ఎస్యూరెన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ సీఎమ్‌డీతో బీమా పరిహారం మంజూరు ప్రక్రియపై ఏడాది కాలంలో 200 సార్లు సంప్రదించామని, అవసరమైన 46 డాక్యుమెంట్లను అందించామని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ బీమా పరిహారం నగదు జమైన వెంటనే బాధిత రైతులకు పంపిణీ చేసేందుకు వీలుగా ఇప్పటికే జాయింట్ అకౌంట్‌ను ప్రారంభించామని చెప్పారు. భాదిత రైతుల బ్యాంక్ అకౌంట్లకు నేరుగా పరిహారం నగదు జమ చేసేందుకు వీలుగా వారి బ్యాంక్ అకౌంట్ వివరాలను తీసుకున్నామన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులతో బీమా పరిహారం నగదు మంజూరుకు నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. సమావేశంలో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ జెడి శ్రీనివాసులు, ఏడి రాజాబాబు, న్యూ ఇండియా ఎస్యూరెన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీ నిర్వాహకులు కొల్లా అజయ్‌కృష్ణ పాల్గొన్నారు.

యువకుడిపై పోక్సో కేసు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో ఓ మైనర్ బాలికను వేధిస్తున్న యువకుడి పై ఫోక్సొకేసు నమోదు చేసినట్లు పోలీసులు గురువారం తెలిపారు. వివరాల మేరకు గ్రామానికి చెందిన మైనర్ బాలికను గ్రామానికి చెందిన బైలడుగు వెంకట్రావు పెళ్లి పేరుతో వెంటపడుతూ వేధిస్తుండటంతో బాలిక తండ్రి ఖాసిం సైదులు బుధవారం బైలడుగు వెంకట్రావును మందలించడంతో వెంకట్రావు కుటుంబ సభ్యులు ఖాసీం సైదులు ఇంటి పైకి వెళ్లి రాళ్లతో దాడి చేయగా దాడిలో మైనర్ బాలిక, తండ్రి ఖాసిం సైదులు, సైదావలి, నాయనమ్మ అంజమ్మకు గాయాలయ్యాయి. మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కూటమిది సంక్షేమ ప్రభుత్వం

ప్రజాశక్తి ప్రత్తిపాడు

కూటమి సంక్షేమ ప్రభుత్వం అని గుంటూరు జిల్లా ఎంపి పెమ్మసాని చంద్ర శేఖర్ అన్నారు.గురు వరం ప్రత్తిపాడు నియోజక వర్గం కేంద్రంలోని మైనార్టీలకు కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన చేయడానికి వచ్చిన ఎంపి ముందుగా ప్రత్తిపాడు నాయకులు నుతల పరమేశ్వరవు,ప్రమీల రాణి వారి 20 సెంట్ల స్థలం మైనార్టీలకు కమ్యూనిటీ హాల్ నిమిత్తం దానం చేశారు. అందులో నిర్మాణం కొరకు ప్రకాశం జిల్లా కి చెందిన డాక్టర్ రాఘవేంద్ర ప్రసాద్ రూ.45లు దాతల సహకారంతో ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ దాదాపు రూ. లక్షల ఉన్న భూమి మైనార్టీలకు దానం చేసిన వారిని అభినందించారు. ఎందుకటే ఇప్పుడు ఉన్న పరిస్థితిలో ఎక్కడ సెంటు భూమి కనిపించినా దానిని కబ్జా చేస్తున్నారనానరు. గుంటూరు జిల్లాలో మొత్తం 9కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తామన్నారు. అందుకోసం నాతో పాటు డల్లాస్‌లో డాక్టర్ వృత్తిలో ఉన్న ప్రకాశం జిల్లాకు చెందిన రాఘవేంద్ర ప్రసాద్ మన జిల్లాకి రూ. 4 కోట్లు ఇచ్చారన్నారు. మైనార్టీలు గతంలో వై యస్ రాజశేఖర్ రెడ్డి 4శాతం రిజర్వేషన్ ఆధారంగా వారి వైపు ఉన్నారని పోయారు. మైనార్టీలు ఆయన కుమారుడు వైపు ఉన్నా జగన్ మైనార్టీలకు చేసింది ఏమి లేదన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ గత పాలన అంతా అరాచకమనీ, సరిదిద్దేందుకు సమయం పడుతుందని తెలిపారు. త్వరలోనే రోడ్లు కూడా వేస్తామని ప్రత్తిపాడు ప్రజలు కూటమి ప్రభుత్వం లోన్ అభివద్ధి చూస్తారని అన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరావు మాట్లాడుతూ ముఖ్య మంత్రి బటన్ లు నొక్కారు అవి ఎటు వైపు పోయాయో తెలియదు అవి తీసుకున్న వారు ఎటు పోయారో కూడా తెలి యదు అన్నారు. కనీసం ప్రతి పక్ష హోదా కూడా రాలేదు అన్నారు. అనంతరం ర్యాలీగా ప్రత్తిపాడు తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పిం చారు అనంతరం కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేసుకున్నారు.అక్కడి నుండి ఏం.పి గుంటూరు వెళ్ళిపోయారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద నుండి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ అమరేశ్వరీ, రాష్ట్ర మీడియా రైతు కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరావు,మండల పార్టీ అధ్యక్షుడు ప్రసాద్, మాజీ జడ్పీటీసీ భాగ్యరావు,అన్నపర్తి సీతమ్మ, నాయకులు కార్యకర్తలు బారి ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలేశారు. టిడిపి మండల అధ్యక్షులు మైలా వెంకట రామరాజు, ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మి నారాయణ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు చందు శ్రీరాములు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వీరంకి రంగారావు పాల్గొన్నారు.



విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై కేంద్రం వెనక్కు తగ్గాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటికరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని తొలగించిన 2500 మంది కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఏఐటి యుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్.వెంకట సుబ్బయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏఐటియుసి జాతీయ సమితి పిలుపు మేరకు గురువారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో సిపిఐ కార్యాల యం వద్ద నుం డి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ లాభాల బాటలో ఉన్న పరిశ్రమ వేల కోట్ల రూపాయలు కేంద్రానికి పన్నులు చెల్లించిన సంస్థను కారు చౌకగా కార్పోరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు నష్టాలు చూపిస్తు న్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటుపరం చేయాలని చూడడం, కార్మికులను తొలగించడం రాష్ట్రానికి అన్యాయం చేయడమే నన్నారు. తొలగించిన 2500 మంది కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఉక్కు తయారీకి సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో 33 మంది ప్రాణ త్యాగంతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం ఏఐటియుసి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ప్రజలను ఏకం చేసి ఉద్య మిస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయ కార్యనిర్వహణ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఏఐటియుసి నాయకులు ఉప్పలపాటి రంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, సత్యనారాయణ రాజు, అంజిరెడ్డి, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

లారీ ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - తెనాలి

మోపెడ్‌పై వెళుతున్న వృద్ధుడిని లారీ ఢీకొనడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. త్రీ టౌన్ పోలీసులు వెల్లడించిన వివ రాల ప్రకారం రూరల్ గ్రామం కోపల్లెకు చెందిన కారుమంచి దేవ దానం (70) పట్టణంలో ఓ షాపు ప్రారంభోత్సవ కార్య క్రమానికి హాజరై తిరిగి వెళుతుండగా సుల్తానాబాద్ వద్ద సిమెం టు లోడుతో గుంటూరు వెళుతున్న లారీ ఢీకొంది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రమాదం విషయం తెలుసు కున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఎక్సైజ్ ఎస్ఐ కె శ్రీనివాసరావు

మద్యం కేసులో ఉన్న వ్యక్తుల బైండోవర్
మద్యం దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మద్యం కేసులలో ఉన్న ఇద్దరు వ్యక్తులను బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ కె శ్రీని వాసరావు గురువారం తెలిపారు.ఈపూరు మండలంలోని గుండె పల్లి,అంగలూరు గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులను తహశీ ల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. రొంపిచర్ల మండలంలోని త్రికోటేశ్వర వైన్స్, ఈపూరు మండ లంలోని ఆరేపల్లి ముప్పాళ్ళ గ్రామంలోని 7హిల్స్ వైన్స్ మద్యం దుకాణా లలో రికార్డులను తనిఖీ చేశామన్నారు. సారాయి, అక్రమ మద్యం, కల్తీకల్లు, మాదకద్రవ్యాల సమాచారం తెలిస్తే స్థానిక ఎక్సైజ్ పోలీసులకు తెలియజేయాలని ఎస్సై కోరారు.

విద్యార్థి మిత్ర కిట్టు అందజేత

ప్రజాశక్తి - చేబ్రోలు

గురువారం విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్టు అందజేశామన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారా కోడూరు ప్రధానోపాధ్యాయులు ఎం.ఏడుకొండలు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి 2, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ వి నాగమల్లేశ్వరరావు పాల్గొని విద్యార్థులకు కిట్లు పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. ఎంఈఓ రాయల సుబ్బారావు మాట్లాడు తూ విద్యార్థులు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు బ్యాగు 3 జతల యూనిఫామ్ బెల్టు షఉ డిక్షనరీ కిట్ వస్తువులు సక్రమంగా వినియోగించు కోవాలని విద్యార్థుల కు సూచించారు. తల్లి దండ్రులకు ఆర్థిక భారం లేకుండా ప్రభు త్వమే విద్యార్థులకు రూ.2800లు విలువచేసే విద్యార్థి కిట్ బహుకరించడం జరిగిందని అన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జీవితంలో ఉన్నతంగా ఎదగా లని ఆయన ఆకాంక్షించారు. వేసవి సెలవుల తర్వాత పున్ణ ప్రా రంభం తొలిరోజు పాఠశాలకు హాజరైన 200 మంది విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్టిని బహుకరించడం జరిగిందని అన్నారు . కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రాయల సుబ్బారావు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వి నాగమల్లేశ్వరరావు ఎంపిటిసి ఎన్ రమేష్. జై విశ్వేశ్వరరావు కె ప్రసాద్ మంగళ గౌరీ డి వి ఎస్ శ్రీనివాస్ సి హెచ్ నాగేశ్వరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

18 నుంచి పొగాకు కొనుగోలు కేంద్రాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట


బాధ్యతలు స్వీకరిస్తున్న తిరుపతి రాయుడు

స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ కార్యదర్శిగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన దేవరకొండ తిరుపతి రాయుడు గురువారం పదవీ బాధ్యతలను చేపట్టారు. ఆయన గతంలో తణుకు మార్కెట్ యార్డుకు సెక్రటరీ గా పని చేశారు. బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు. తిరుపతి రాయుడు మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరిస్తానని, నియోజకవర్గ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లరావు చేస్తున్నా అభివృద్ధికి సహకరిస్తానని, గ్రామాల్లో లింక్ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. 18 నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.తిరుపతి రాయలుకు యాడ్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.


రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే, సొసైటీ సభ్యులు, ఇతరులు

ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలి

ప్రజాశక్తి - నాదెండ్ల

నాదెండ్ల మండల ఎంపీడీవో కార్యాలయంలో రెడ్ క్రాస్ సొసైటీ వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని గురువారం మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరం నిర్వాహకులు, సొసైటీ సభ్యులతో మాట్లాడిన ఆయన రక్తదాన ఆవశ్యకతపై యువత కు అవగాహన కల్పించాలని చెప్పారు. రక్తదానాన్ని జీవితంలో కచ్చితంగా చేపట్టాల్సిన ఒక మంచి కార్యక్రమంగా నేటి యువత భావించేలా వారిలో చైతన్యం తీసుకురావాలని ప్రత్తిపాటి నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఆయన రక్తదాతలతో మాట్లాడి, వారికి ప్రశంసాపత్రాలు, పండ్లు అందించారు. కార్య క్రమంలో ఎంపీడీవో స్వరూప రాణి, ఎమ్మార్వో, టీడీపీ నాయ కులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, బండారు పల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, నల్లమోతు హరిబాబు, గంగా శ్రీనివాసరావు, కందుల రమణ, గట్టినేని రమేష్, గుర్రంనాగపూర్ణ చంద్రరావు, వజ్జసింగయ్య, గట్టినేని విజయ్ సాయి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న రీజనల్ మేనేజర్ రవికుమార్

రుణాలను సకాలంలో చెల్లించండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

తీసుకున్న ఋణాలు సకాలంలో తిరిగి చెల్లించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ పి.రవికుమార్ రైతులకు విజ్ఞప్తి చేశారు. సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామంలో సత్తెనపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో వ్యవసాయ రుణాలపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ సకాలంలో రుణాలు చెల్లించి రాయితీ పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్లు బాల గణేష్, బాలాజీ, బ్రాంచ్ మేనేజర్ సాంబశివరావు టిడిపి నాయకులు లగడపాటి గజానన గద్దె అప్పారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భూములు పోయి కూలీలుగా మారి

పనుల్లేక కూలీల అయోమయం - ప్రస్తుతమున్న రేట్లను పరిగణలోకి తీసుకోవాలంటున్న బాధిత రైతులు


న్యాయవాదితో పాటుగా పల్నాడు కలెక్టర్‌ను కలిసిన నష్టపోయిన రైతులు



ప్రజాశక్తి - చిలకలూరిపేట

రోడ్ల అభివృద్ధి నిమిత్తం రైతుల వద్ద ఉన్న 30 సెంట్లు, 40 సెంట్లు, 60 సెంట్లుగా ఉన్న భూమిని రహ దారుల విస్తీర్ణాధికారులు తీసుకోవటం, నష్టపరిహారం సక్రమంగా ఇవ్వకపోవడం వల్ల చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఒక్క పసుమర్రులోనే షుమారుగా 60 మంది రైతులన్నారు ఈ పొలాలపై అధిరపడి వందల్లో కౌలు, వ్యవసాయ కూలీలు వున్నారు. జాతీయ రహదారి 167 ఏ విస్తరణ పేరుతో, చీరాల ఓడ రేవు నుండి (3 5.200 కి.మీ.) నకరికల్లు,(81.690 కి.మీ) పిడుగురాళ్ల వరకు ఏర్పడుతున్న రహదారి నిర్మాణంలో భూములు ఒక్క పసుమర్రు గ్రామంలోనే 60 ఎకరాల వరకు తీసుకున్నారన్నారు. ఇప్పుడు భూములు పోయి, ఉపాధి లేక కౌలు దారులకు వ్యవసాయ కూలీలు పనిలేక, ప్రత్యామ్నాయ పనులు కూడా లేక దిక్కు తోచని స్థితిలో ఉన్నామన్నారు.రహదారికి అతి సమీపంగా ఉన్న భూములకు ఒక్కొక్క ఎకరానికి రూ. 40 లక్షల వరకు కొద్దిగా దూరంగా ఉన్న భూములకు రూ.12 లక్షలు విలువ నిర్ణయించారన్నారు. భూములు కోల్పోయిన రైతులకి భూములు చూపించాలని నష్టపరిహారం పున:పరిశీలించాలని అంటున్నారు. పసుమర్రు గ్రామానికి చెందిన న్యాయవాది గదే.రవితేజ మాట్లాడుతు భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు సముచిత పరిహారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. విలువను లెక్కించే తప్పుడు వాస్తవ మార్కెట్ విలువ, జీవన నష్టాన్ని, గ్రామీణ ప్రాంతగా పరిగణనలోకి తీసుకోకుండా నష్ట పరిహారాన్ని లెక్కించారన్నారు. అందువల్ల నష్ట పరిహారం పెంచమని భూసేకరణ చట్టం 2013 మొదటి షెడ్యూల్ ప్రకారం న్యాయబద్ధమైన పరిహారం కోరుతూ గ్రామాల రైతులు కలెక్టర్ దగ్గరకు ఆర్బిట్రేషను కోసం తీసుకు వెళ్లారన్నారు. రోడ్డుకు దూరంగా ఉన్న భూములు ప్రస్తుతానికి 12 లక్షల చొప్పున లెక్క కట్టారన్నారు. ఇక్కడ రైతు కూలీలు, కౌలుదారుల సంగతి భూ సేకరణ అధికారులు కనీసం పట్టించు కోలేదన్నారు. ఏ ప్రాంతంలో అయితే భూసేకరణ చేపడుతున్నారో ఆ ప్రాంత అభివృద్ధిని చేపట్టాల్సిన బాధ్యత కూడా భూసేకరణ చేసిన సంస్థపై ఉంటుందన్నారు. పసుమర్రు గ్రామంలో పొలాల్లో నుంచి చెరువుకి వచ్చే నీరుకి ప్రణాళిక బద్ధత చేయక పోవడంతో అవి చెరువుకి రాకుండా దారి మళ్లీ పొలా ల్లో నిల్వ ఉండటం వల్ల ఆయా రైతులు నష్టపోతా రన్నారు. సం బంధిత అధికారులు పట్టించు కోవాలన్నారు.


మండపల్లి సాంబయ్య

రైతు కూలి, కౌలు రైతు మండపల్లి సాంబయ్య మాట్లాడుతూ రోడ్డు వేయక ముందు ఎకరం రేటును అధికారులు లెక్క కట్టారని, అదీ ఎకర రూ. 12 లక్షలు కట్టారని దీనికి చట్టం ప్రకారం నష్టపరిహారం కలిపి రూ. 30 లక్షలు కట్టారనీ, షుమారుగా రూ.40 లక్షలు దాకా కట్ట వచ్చున్నారు. ప్రస్తుతం రోడ్లు వేయటం పూర్తి కావస్తోందన్నారు. ప్రస్తుతానికి రేట్లు పెరిగాయని అధికారులు ఈ పెరిగిన రేట్లు పరిగణనలోకి తీసు కోవాలన్నారు.


బైపీనిడు శివయ్య

కౌలు రైతు బైపీనిడు శివయ్య మాటల్లో మూడేళ్ల పైగా కౌలు భూమిలో వ్యవసాయం చేస్తున్నానన్నారు. ఇప్పుడు ఆ భూమి పోయిందన్నారు. కొత్త భూమి ప్రస్తుతానికి కౌలుకు తీసుకునే స్థోమత లేదని కనీసం నష్టపరి హారం గూర్చి ఆలోచి చాలంటున్నారు.

స్థానిక మండల తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ మార్కెట్ విలువ ఆధారంగా కా-లా (కంపెటెం టెంట్ అథారిటీ ఫర్ ల్యాండ్ అక్విజిషన్) వారు రూ. 12 లక్షలు నిర్ణయించారన్నారు. అదనంగా 2.5 శాతం కలిపి ఎకరానికి రూ.30 లక్షల వరకుపరిహారం చెల్లించారన్నారు. ఎవరికైనా అన్యాయం జరిగిందనుకుంటే ఆర్బిట్రేషన్ కమిటీకి వెళ్లవచ్చున్నారు.

ప్రగడ రాజమోహన్‌రావు మృతి

చిలకలూరిపేట కళా నిలయం వ్యవస్థాపకులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రముఖ రంగస్థల నటుడు, దర్శకుడు, కళా నిలయం వ్యవస్థాపకులు, కళా పోషకులు ప్రగడ రాజ మోహన్ రావు (87) గురువారం ఉదయం సుబ్బయ్య తోటలో తన నివాసంలో కన్ను మూశారు. ఆయనకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన గత కొంత కాలంగా వయోభార సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో చిలకలూరిపేట రంగస్థల లోకంలో తీవ్ర విషాదం అలుముకుంది. రాజ మోహన్‌రావు రంగస్థలానికి చేసిన సేవలు అపార మైన వని నాకు మంచి మిత్రుల్ని ప్రజానాట్యమండలి ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ కార్యదర్శి నూతలపాటి కాళిదాసు అన్నారు. రాజమోహనారావు 1950వ దశకంలో 'కళా నిలయం' నాటక సంస్థను స్థాపించి, కూచిపూడి భరత నాట్యాలను చిన్న పిల్లలకు నేర్పించి చిలకలూరిపేటకే వన్నెతెచ్చారన్నారు. నిబద్ధత అంటే ఏమిటో ఆయనను చూసి



నేర్చుకోవాలన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే కళా నిలయానికి మంచి గుర్తింపు తీసుకువచ్చిన వ్యక్తి అన్నారు. అనేక నాటకాలను ప్రదర్శించారన్నారు. ఎందరో యువ నటులకు మార్గదర్శనం చేసి, వారిని ఉత్తమ కళాకారులుగా తీర్చిదిద్దార న్నారు. ఆయన దర్శకత్వంలో ప్రద ర్శితమైన పలు నాటకాలు ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసలు అందు కున్నాయన్నారు. నటుడిగా ఆయన ప్రదర్శించిన బహుముఖ పాత్రలు ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశాయన్నారు. తీవ్ర మన స్థాపానికి గురైనట్లు ఆయన తెలిపారు. కళానిలయం స్థాపించిన దగ్గర నుంచి ఈ సంవత్సరం మే నెలలో 24, 25, 26 తేదీలలో పోటీలను నిర్వహించిన ఘనత ఈయనకే దక్కుతుందన్నారు. 40 సంవత్సరాల సేవలో కరోన ఒక్క సంవత్సరం మాత్రమే తాత్కాలికంగా నాటికలు ఆపారన్నారు. రాజ మోహన్‌రావు మృతిపట్ల పలువురు రంగస్థల ప్రముఖులు, కళాకారులు, రాజకీయ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన సేవలను స్మరించు కుంటూ, తెలుగు రంగస్థలం ఒక గొప్ప వ్యక్తిని కోల్పో యిందని పేర్కొన్నారు. ఆయన అంత్యక్రియలు సాయంత్రం పూర్తి చేశారు. ఆయన మరణం చిలక లూరిపేటకు తీరని లోటని కళాకారులు అన్నారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. అంతిమ యాత్రలో కళాకారులు స్నేహితులు అభిమానులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సివిల్ జడ్జి సలోమి

బాల కార్మికులు లేని సమాజం కావాలి : సివిల్ జడ్జి సలోమి

ప్రజాశక్తి - నరసరావుపేట

ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అధితులుగా సివిల్ జడ్జి సలోమి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల కార్మికులు ఎక్కడైతే ఉంటారో వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించి విద్యని అభ్యసించే విధంగా అందరు కషి చేయాలని ఆమె కోరారు. బాల కార్మికులు లేని సమాజం కావాలన్నారు. పిల్లలకు కావాల్సిన పోషకాహారాన్ని అందరికీ అందేలా చూడాలన్నారు. ప్రభుత్వం తరపున అందించే ప్రతి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ సిడిపిఓ బి మాణిక్య రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ లీగల్ అథారిటీ ప్రసాద్, బ్లసినా, పిఎల్ వై సుబ్రమణ్యం,రజాకు షకీలా సోషల్ వర్కర్ డేవిడ్, డిసిపిఓ శబరి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫీజుల పేరిట దోచుకుంటున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చదువులు, పుస్తకాలు పేరిట తల్లిదండ్రుల వద్ద నుండి లక్షలాది రూపాయలు దోచుకుంటున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కన్వీనర్ కోట సాయి కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సాయికుమార్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాంతాలలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు పుట్టగొడుగులుగా పెరిగాయని, అధికఫీజులతో, పుస్తకాల పేర్లతో ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారన్నారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికడతామని చెప్పి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎక్కువ ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థ లను గుర్తించి, ఆ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ప్రతి మండల, నియోజకవర్గ కేంద్రాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

మృతులకు ఎమ్మెల్యే సంతాపం

ప్రజాశక్తి - వినుకొండ

అహ్మదాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. విమాన ప్రమాద బాధితులకు ప్రగాఢ సానుభూతి, మృతులకు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. దేశంలోనే కోట్లాదిమంది ప్రజ లందరి ప్రార్థనలు వారితోనే ఉన్నాయన్నారు. ఘటన జరిగిన వెంటనే రంగంలోకి దిగిన సహాయ బందాలు, వేగంగా చర్యలు చేపడుతున్న కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

వాగ్దానాలు మరిచి ప్రజాదరణ కోల్పోతున్న ప్రభుత్వం

సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి - తెనాలి

ప్రజలపై పన్నుల భారం ఉండదని, గత ప్రభుత్వంలో పెంచిన పన్నులను తగ్గిస్తామని ఎన్నికలవేళ ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం విస్మరించిందని సిపిఎం తెనాలి ఏరియా కార్యదర్శి కె.బాబు ప్రసాద్ విమర్శించారు. స్థానిక చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో గురువారం సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సిఐటియు డివిజన్ కమిటీ కార్యదర్శి షేక్ హుస్సేన్ వలి అధ్యక్షతన జరిగిన సమా వేశంలో బాబు ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు కేవలం అదాని వంటి కార్పోరేట్లకు దోచి పెట్టేందు కేనని విమర్శించారు. పెంచిన పన్నుల భారాన్ని కూడా తగ్గిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సామాన్యులపై పన్నుల భారం మోపుతుం దన్నారు. ఇదే వైఖరి కొనసాగితే ప్రభుత్వం ప్రజల మద్దతు కోల్పోతుందని, ప్రజా సమస్యలపై ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రంలో ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎస్. సుబ్రమణ్యం, మొవ్వా ఆదినారాయణ, ఆర్ ఆంజనేయులు, కె.రత్నప్రసాద్, కె.దుర్గా ప్రసాద్ ప్రభుత్వ విధానాలను తప్పుపట్టారు. కార్యక్రమంలో ఎపిఆర్పిఎ తెనాలి డివిజన్ నాయకులు జి ప్రసాద్, కె.వెంకటరమణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు బి.బ్రహ్మారెడ్డి, ఎంద్రపాటి అశోక్, ఎన్ రాజ్యలక్ష్మి, నాని పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాబు ప్రసాద్



బార్అసోసియేషన్ బృందంతో మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి

కోర్టు భవనాలను పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి

ప్రజాశక్తి - తెనాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ చక్రవర్తి గురువారం తెనాలి కోర్టు భవనాలను సందర్శించారు. కోర్టు ప్రాంగణంలో మౌలిక సదుపాయాలను ఆయన పరిశీలించారు. బార్ అసోసియేషన్ బఅందం, పలువురు న్యాయవాదులతో ఆయన మాట్లాడారు. పలు సమస్యలను వారు ఆయన దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా బార్ అసోసియేషన్ స్థలాన్ని ఫోక్సో కోర్టుకు కేటాయించారని, బార్ అసోసియేషన్ హాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, గతంలో హైకోర్టు న్యాయమూర్తులు బార్ అసోసియేషన్ ఏర్పాటుకు సహకరిస్తామని హామీలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. ప్రత్యామ్నాయం చూపాలని జిల్లా జడ్జిని కోరారు. ఈ మేరకు వినతి పత్రాన్ని సమర్పించారు. సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని న్యాయమూర్తి హామీ నిచ్చినట్లు భార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వెల్లడించారు. కార్యక్రమంలో 11వ అదనపు జిల్లా జడ్జి డి.శ్రీనివాసులు, పిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం శ్రీధర్, రెండవ అదనపు సివిల్ జడ్జి రాజ శేఖర్, మొదటి అదనపు సివిల్ జడ్జి పి.వివేక్ వర్ధన్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్, సెక్రెటరీ హరిదాసు గౌరీ శంకర్, న్యాయవాదులు సుధాకర్, బి.ఎం.ఎస్. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





చెత్త తరలింపు కోసం మూడు అధునాతన వాహనాలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నగరపాలక సంస్థకు సుమారు రూ.3.40 కోట్ల విలువైన మూడు అధునాతన వాహనాలు సమకూరాయి. చెత్తను తరలించేందుకు బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో వినియోగిస్తున్న కాంఫాక్టర్లు రెండు మంగళగిరి నగరపాలక సంస్థకు చేరుకున్నాయి. ఒక్కో కాంఫాక్టర్ ధర రూ.1.48 కోట్లు. ట్రాక్టర్లు, ఆటోల ద్వారా సేకరించిన వ్యర్థాలను ఈ కాంఫాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డు కు తరలిస్తారు. ఇప్పటి వరకూ ట్రాక్టర్లలో తరలిస్తుండగా వ్యర్థాలు మార్గం మధ్యలో రోడ్లపై పడిపోతున్న దుస్థితి. ఈ వాహనాలు వినియోగంలోకి వస్తే ఎక్కడా చెత్త బయటకు కనిపించదని అధికారులు చెబుతున్నారు. ఇక నగరపాలక సంస్థ పరిధిలో బీటీ రహదారులపై ఏర్పడే గుంతలను ఎప్పటికప్పుడు పూడ్చేందుకు రూ.1.48,73,900/- విలువైన పార్ట్ హెూల్ రిపేర్ వాహనం కూడా నగరపాలక సంస్థకు సమకూరింది. రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన ఈ అధునాతన వాహనాలను త్వరలోనే నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు.

అందరికీ రేషన్ కార్డులు అందని ద్రాక్షే

ప్రజాశక్తి - పెదకాకాని

ప్రభుత్వం అందరికీ రేషన్ కార్డులు ఇస్తాం అని మొదలుపెట్టిన రేషన్ పాలసీ సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తుంది అని సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ అన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి అందరికి రేషన్ కార్డులు అందిస్తామని పత్రికల్లో అనేక సార్లు చెబుతున్నప్పటికీ వాస్తవ రూపం దాల్చట్లేదు అన్నారు. రేషన్ కార్డుల జారీలో మరియు మార్పు చేర్పులలో ఉన్న సాంకేతిక లోపం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుం దన్నారు. ఒక్కొక్క కుటుంబంలో పెళ్లి అయ్యి పిల్లలు పుట్టి సంవత్సరాలుగా ప్రభుత్వం కార్యాలయం చుట్టూ తిరుగుతున్న బిపిఎల్ రేషన్ కార్డులు ఇవ్వట్లేదు అన్నారు. హౌస్ మ్యాపింగ్ అని గొప్పగా చెప్పుకునే ప్రభుత్వం దాని ఆధారంగా రేషన్ కార్డులు స్ప్లిట్ అనే అంశాన్ని పరిగణలోకి తీసుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కొత్త రేషన్ కార్డు జారీలో 300 కన్నా ఎక్కువ యూనిట్లు కరెంటు బిల్లును సాకు చూపి జారీ చేయట్లేదు అన్నారు. రేషన్ కార్డుల జారీ మరియు మార్పు చేర్పులలో ఉన్న సాంకేతిక సమస్యను వెంటనే పరిష్కరించి అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని శివాజీ డిమాండ్ చేశారు

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక 21వ డివిజన్, కెవిపి కాలనీలో చైల్డ్రైట్స్ అడ్వకేసీ ఫౌండేషన్ - క్రాఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ, ర్యాలీ నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ కె.గురవయ్య మాట్లాడుతూ బాలలతో పనిచేయించడం చట్టరీత్యా నేరమని, బాలలందరూ పాఠశాలలో ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత వార్డు బాలల సంక్షేమ, రక్షణ కమిటీ చూడాలని పిలుపునిచ్చారు. 6 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు బాలబాలికలు అందరూ చదువుకునే విధంగా చూడాలని కోరారు. 14 సంవత్సరాలలోపు బాలలను ఏపనిలో పెట్టుకొని పని చేయించినా చట్టారీత్యా నేరమని, అలాగే 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు కౌమార బాలలను ప్రమాదకరమైన పనులలో పెట్టుకొని పని చేయించిన చట్టరీత్యా నేరమని తెలియజేశారు.కార్యక్రమంలో కొల్లి శారద రౌండ్టేబుల్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసరావు, క్రాఫ్ జిల్లా కో-ఆర్డినేటర్ జి.వెంకట్ మాట్లాడుతూ ఎవరైనా బాలలను ప్రమాదకర వృత్తులు, ప్రక్రియలో పనిలో పెట్టుకుంటే బాల, కౌమార కార్మికవ్యవస్థ (నిషేధ మరియు నియంత్రణ) చట్టం 1986 సవరణ చట్టం 2016 ప్రకారం శిక్షార్హులవుతారని, 6 నెలల నుండి 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.20వేల నుండి రూ.50వేల వరకూ జరిమానా విధించటం జరుగుతుందన్నారు. బాలలను గాని, కౌమార బాలలను గాని బాల కార్మికులుగా పని చేయిస్తుంటే మీరు వెంటనే టోల్ఫ్రీ నెంబర్లకు 100, 1098గానీ, 1800 102 7222 ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శారదా రౌండ్ టేబుల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం.థామస్రెడ్డి, సిబ్బంది జగదీష్, పున్నారెడ్డి, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్, ఉపాధ్యాయులు

మెరుగైన పారిశుధ్య సేవలకు చర్యలు

కమిషనర్ పులి శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరును చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దుకోవడానికి, ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించేలా 57 ఎన్నికల వార్డులకు ఒక్కొక్క శానిటరీ ఇన్స్పెక్టర్ చొప్పున బాధ్యతలు కేటాయించినట్లు కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రజారోగ్య విభాగం అధికారులతో ట్రేడ్లైసెన్స్లు, పారిశుధ్య పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య విభాగం పనితీరులో మార్పు రావాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ సులభంగా, ప్రజలకు జవాబుదారీగా ఉండేందుకు శానిటరీ ఇన్స్పెక్టర్లను ఎలక్షన్ వార్డుకు ఒకర్ని కేటాయిస్తున్నామని తెలిపారు. వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శుల ద్వారా ఎన్నికల వార్డుల వారీగా ప్రస్తుతం ఉన్న ఇళ్ల సంఖ్యను తీసుకొని, ఈనెల 15 నుండి అమలు జరిగేలా ఉత్తర్వులు ఇస్తామన్నారు. త్వరలో ఇంటింటికి స్కానర్లు ఏర్పాటు చేసి, కమాండ్ కంట్రోల్ రూమ్కి అనుసంధానం చేస్తామన్నారు. తద్వారా ఏ ప్రాంతంలో ఇంటింటి చెత్త సేకరణ జరగలేదో తెలుస్తుందన్నారు. జనన,మరణ ధవ పత్రాల నమోదుపై ఇన్స్పెక్టర్లపై పలు ఫిర్యాదులు అందుతు న్నాయని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సమావేశంలో సిఎంఓహెచ్ఓ డాక్టర్ పిజె అమతం, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, బయాలజిస్ట్ రామారావు, శానిటరీ సూపర్వైజర్లు ఆయుబ్ ఖాన్, సోమశేఖర్, ప్రసాద్, ప్రజారోగ్య విభాగ సూపరిండెంట్ పోలేశ్వరరావు పాల్గొన్నారు.

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని వడ్డేశ్వరం రాధా రంగానగర్లోని కమ్యూనిటీ హాల్ సెంటర్లో, అంగన్వాడీ కేంద్రంలో గురువారం జనసేన పార్టీ సీనియర్ నాయకులు దాసరి శివ నాగేంద్రం, ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ మంగళగిరి వడ్డేశ్వరం సెక్టార్ ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ముందుగా సరస్వతి మాత చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాసరి శివ నాగేంద్రం చిన్నారులకు పలకలు, నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా దాసరి శివ నాగేంద్రం మాట్లాడుతూ సంగీతానికి, విద్యకు దేవత సరస్వతి మాత అని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ మంగళగిరి వడ్డేశ్వరం సెక్టార్ అంగన్వాడీ టీచర్ బండారు కృష్ణవేణి, సఫియా, భవాని, స్వప్న, భూలక్ష్మి, మణికంఠ చంద్ర శేఖర్ శర్మ, విద్యాహి, ప్రసన్న కుమారి, నాగమణి, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు పలకలు పంపిణీ చేస్తున్న దాసరి శివ నాగేంద్రం

వార్డుల్లో కమిషనర్ ఆకస్మిక పర్యటన

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ అలీమ్ బాషా పారిశుధ్య సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఆకస్మికంగా వార్డుల్లో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం గండాలయ్య పేట సచివాలయ పరిధిలో వేకువ జామున పర్యటించారు. పారిశుధ్య, రహదారి సమస్యలను ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షా కాలం ప్రారంభమైన నేపథ్యంలో పారిశుధ్య సమస్యను నిర్లక్ష్యం చేయవద్దని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశు భ్రతలో బాధ్యతాయుతంగా వ్యవహరించా లన్నారు. సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కమిషనర్

పెదకూరపాడు ఏవోగా కృష్ణయ్య

ప్రజాశక్తి - పెదకూరపాడు



పెదకూరపాడు మండల వ్యవసాయ శాఖ అధికారిగా డి.కృష్ణయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఆయన బెల్లంకొండ వ్యవసాయ శాఖ అధికారిగా పని చేశారు. ఇప్పటి వరకు పెదకూరపాడు మండల వ్యవసాయ శాఖ అధికారిగా పని చేసిన ఇంజం శాంతి నరసరావుపేట మండల వ్యవసాయ శాఖ అధికారిగా బదిలీ అయ్యారు.వ్యవసాయ శాఖ సహాయకులు కృష్ణయ్యకు స్వాగతం పలికారు.

సత్తెనపల్లి వ్యవసాయ అధికారిగా సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



సత్తెనపల్లి మండల వ్యవసాయ అధికారిగా బి.సుబ్బారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. వ్యవసాయ కమిషనరేట్ కార్యాలయంలో వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న సుబ్బారెడ్డి సాధారణ బదిలీల్లో భాగంగా సత్తెనపల్లి ఎఓగా నియమితు లయ్యారు. ఇప్పటి వరకు ఎఓగా పనిచేస్తున్న శ్రీధర్ రెడ్డి ముప్పాళ్ళ మండలానికి బదిలీ అయ్యారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం విపర్ల రెడ్డిపాలెం గ్రామంలోని పీఎం ఏ.పీ. మోడల్‌స్కూల్‌లో గురువారం సర్వేపల్లి రాధా కృష్ణ విద్యార్థి మిత్ర పథకం ద్వారా విద్యార్థులకు పాఠ్య పుస్త కాలు, నోటు, వర్కు పుస్తకాలు 6వ తరగతి పిల్లలకు ఇంగ్లీషు డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠ శాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రవినాయక్ మాట్లాడుతూ విద్యా ర్థులు పుస్తకాలను జాగ్రత్తగా చూసుకోవాలని ప్రభుత్వ ఆశయానికనుగుణంగా బాగా చదువుకొని ప్రగతి పథంలో నడవాలని కోరారు. పాఠ్యపుస్తకాలలో ఉన్న విషయాన్ని క్షుణ్ణంగా చదువుకుంటే ఎటువంటి పోటీ పరీక్షల్లోనైనా విజయం సాధించగలుగుతారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పిహెచ్‌సి వైద్యులు, సిబ్బంది

టీబీ నిర్మూలనకు కృషి చేద్దాం

ప్రజాశక్తి - క్రోసూరు

టి.బి ముక్తి భారత్ అభియాన్ ప్రత్యేక క్యాంపైన్‌ను విజయవంతం చేద్దామని పిహెచ్‌సి వైద్యులు సిరిచందన రాంబాబు నాయక్, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖాశాంసన్ అన్నారు గురువారం పల్నాడు జిల్లా క్రోసూరులో టీబీ వ్యాధిపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. వైద్యాధికారిని సిరి చందన మాట్లాడుతూ రెండువారాలకు మించి దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం, కళ్లెలో రక్తం పడటం, ఛాతి నొప్పి, ఊపిరి తీసుకోవడం ఇబ్బం ది అవటం, బరువు తగ్గడం, ఆకలి తగ్గటం, అలసట శరీరంలో కణుతులు, వాపు రావడం, క్షయ వ్యాధి లక్షణాలని పేర్కొ న్నారు. క్షయ వ్యాధిని కళ్ళే పరీక్ష చేయడం ద్వారా నిర్ధారిం చవచ్చని, సిబి నాట్, నూతన విధానాల ద్వారా టిబి పరీక్షలు చేయబడతాయని వైద్యాధికారి రాంబాబు నాయక్ అన్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడిని గాని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గానీ సచివాలయం ఆరోగ్య కార్యకర్తను గాని సంప్రదించాలి అన్నారు. సీనియర్ టిబి ట్రీట్మెంట్ సూపర్వైజర్ సౌజన్య, సీనియర్ అసిస్టెంట్ జానీ భాష సాంబశివరావు స్టాఫ్ నర్స్ రాణి ఫార్మసిస్ట్ ఫాతిమా ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్ ఆరోగ్య, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి విజయోత్సవ ర్యాలీలు



వెల్దుర్తిలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



క్రోసూరులో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై, ఏడాది పూర్తి అయిన సందర్భంగా గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో పట్టణంలో కూటమి నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. టిడిపి కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ మల్లమ్మ సెంటర్, గడియార స్తంభం సెంటర్ మీదుగా పల్నాడు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వరకు సాగింది. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ఎన్టీ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని అన్నారు. విజయోత్సవ ర్యాలీలో నియోజకవర్గ పరిశీలకులు మన్నవ మోహనకృష్ణ, రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ గోను గుంట్ల కోటేశ్వరరావు, ఏఎంసి చైర్మన్ పూనాటి శ్రీనివాస్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు కొల్లిబ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి మహిళానేతలు, కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి- వెల్దుర్తి

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతులు మీదిగా భారీ కేక్ కట్ చేయించి పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ వరకు సాగిన ర్యాలీ అనంతరం అక్కడే మహిళ సమక్షంలో ఎమ్మెల్యేకేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసుకున్నారు. కార్యక్రమంలో జూలకంటి అక్కిరెడ్డి, కుర్రి శివారెడ్డి, కళ్లెం రామాంజనేయరెడ్డి, రాజ బోయిన మధు, వజ్రం నాయక్, ఎంపీడీవో ప్రసాద్ రావు, ఏపీఓ రేఖా జ్యోతి, వెల్దుర్తి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- క్రోసూరు

క్రోసూరులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కేక్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల అంధకారాన్ని తొలగించి, ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పుతో కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. నియోజకవర్గంలో రూ.84 కోట్ల అభివద్ధి పనులు చేసామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ కాండ్రు కాశయ్య, నలజాల కోటేశ్వరరావు, అనుమల వెంకటరామిరెడ్డి, గుడిపాడు భాషా, మహిళా నాయకురాలు వేగుంట రాణి, దిద్దుల యోహాను, హసన్ మన్నెం శ్రీనివాసరావు, తోక వెంకట్రావు, అనుముల పూర్ణచంద్రరావు, జుజ్జురి వెంక ట్రావు, బింగి నవీన్, కరీముల్లా, సలాం, షేక్ ముస్తఫా, మహబూబ్ సుభాని డల్లి ఉపసర్పంచ్ మస్తాన్, బండారు మైసూర్ బాబు, క్రోసూరు గ్రామపంచాయతీ అధ్యక్షుడు రవి, రామాంజనేయులు గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- పెదకూరపాడు

అభివృద్ధికి, సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ మాత్రమే పునాదిఅని పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అత్తిమల రమేష్ అన్నారు. గురువారం పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ పెదకూరపాడు మండలంలో కోట్లాది రూపాయలతో అభివద్ధి పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో నాయకులు పటాన్ నూర్జహాన్, బెల్లంకొండ రాంగోపాల్రావు, ఇంకా పలువురు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేశారు. సత్తెనపల్లి పట్టణంలోని రఘురాం నగర్ ప్రజావేదికలో టిడిపి నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యెలి లేడి రామస్వామి పట్టణ అధ్యక్షులు మస్తాన్ వలీ టిడిపి నాయకులు చౌట శ్రీనివాసరావు కంబాల వెంకటేశ్వరావు దరువు నాగేశ్వరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- విజయపురిసౌత్

రాష్ట్ర అభిద్ధి సీఎం చంద్రబాబు తోనే సాధ్యమని మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా టీడీపీ,జనసేన నేతలు విజయపురిసౌత్ లోని అంబేద్కర్ సెంటర్‌లో గురువారం కేకే కట్ చేశారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షుడు వీరాస్వామి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు.కూటమి ప్రభుత్వం లో సీఎం చంద్రబాబు నేతత్వంలో అభివద్ధి దూసుకు పోతుందన్నారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, జనసేన అధ్యక్షుడు రాహుల్,ఆడెపు కోటయ్య, బొబ్బిలి చంద్రశేఖర్, మత్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు,ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఊరే మార్క్,కట్టారాజు, మస్తాన్, చరణ్,బన్ను పాల్గొన్నారు.

ప్రజాశక్తి- దుర్గి

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో కొన్నింటిని ఇప్పటికే అమలు చేయడం జరిగిందని మరికొన్ని పథకాలు అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నదని ఎంపీపీ సునీత సాయి శంకర్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఈరోజుతో సంవత్సరం పూర్తయిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నుండి స్థానిక స్టేట్ బ్యాంక్ సెంటర్ వరకు గురువారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించింది. ఎంపీపీ మాట్లాడుతూ సామాజిక పెన్షన్లు, ప్రభుత్వ సబ్సిడీ తో గ్యాస్‌సిలిండర్, తల్లికి వందనం పథకాలు అమలు చేశామన్నారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకష్ణదేవ రాయలు కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపల్లి నరసింహారావు మండల అధ్యక్షులు దుగ్గెంపూడి జానకి రామయ్య ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ర్యాలీలో ఎంపీడీవో శివప్రసాద్, ఈవోపీఆర్డి సత్య ప్రసాద్, ఏపిఎం వెంకటరంగారెడ్డి పిఆర్‌ఏ హనుమంతరావు, గ్రామసెక్రటరీలు, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడి టీచర్‌లు, ఆయాలు, ఆశ వర్కర్లు, వెలుగు సీసీలు, డ్వాక్రా మహిళలు, కూటమి నాయకులు రాఘవరావు, రామారావు, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వెలిదండి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భూసార పరిరక్షణపై రైతుల దృష్టి

రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు



మట్టి నమూనాలు సేకరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పంట కాలం పూర్తయిన అనంతరం పొలంలోని వ్యర్థాలను గతంలో ఓ చోట కుప్పచేసి నిప్పుపెట్టి కాల్చేసే వారు. లేదంటే ఇతరులకు అమ్మేవారు. ప్రస్తుతం నేల ఆరోగ్య పరిరక్షణపై రైతులు దృష్టి సారించారు. గతంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు చెప్పినా పట్టించు కోకుండా పంట వ్యర్థాలను పొలాలలో లేకుండా చేయడం లేదా తగులబెట్టడం వంటివి చేసేవారు. ప్రస్తుతం ఆధునిక యంత్రాల వల్ల ఆయా పంటలు సాగు చేసిన రైతులంతా పంటలోని వ్యర్థాలను చేలోనే ఉంచాల్సి వచ్చింది. గతంలో పంట నూర్పిడి చేసిన తర్వాత కొన్ని వ్యర్థాలను నామ మాత్రపు ధరకు అమ్ముకునే వారు. ప్రస్తుతం వచ్చిన ఆధునిక యంత్రాల ద్వారా నూర్పిడి చేయడం వల్ల ఆయా వ్యర్థాలు వినియోగించే అవకాశం లేకుండా పోయింది. పంట వ్యర్థాలు చేలోనే ఉండడం వల్ల దున్నితే భూమిలో కలిసిపోయి సేంద్రియ ఎరువుగా ఉపయోగించుకునే విధానాన్ని అవలంభిస్తున్నారు. మిరప, పత్తి, మొక్కజొన్న ఇతర పంట వ్యర్థాలను సైతం రొటేవేటర్ ద్వారా పొలంలోనే కలియ దున్నుతున్నారు. కలియ దున్నడం మొదలు పెట్టిన కొంత వ్యవధిలోనే కొంగలు చేరి భూమి నుండి బయటకు వచ్చిన క్రిమి కీటకాలను తింటున్నాయి. దీనివల్ల అనంతరం సాగు చేపట్టే పంటలకు చీడపీడలు, పురు గుల సమస్య తగ్గడమే కాకుండా పంటలో వ్యర్థాలు నేల ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశం ఉంటుంది. గతంలో పంటలో వచ్చే చెత్తా చెదారాన్ని తగులబెట్టే వారు. దీనివల్ల పొగ కాలుష్య సమస్య ఏర్పడేది. రైతులు పంట వ్యర్థాలను ఉపయోగించే విధానంలో అనుసరిస్తున్న మార్పులతో వాతావరణ కాలుష్య సమస్యను నేల ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు ఎరువుగా ఉపయోగపడుతుంది. మిరప, పత్తి, కంది, శనగ, ఇతర అపరాల పంటల వ్యర్థాలను పూర్వం వంట చెరుకుగా ఉపయోగించేవారు. ప్రస్తుతం వీటిని పంట చేతికి వచ్చిన అనంతరం సేంద్రియ ఎరువుగా ఉపయోగిస్తున్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్నాం...

భూసార పరిరక్షణ పై రైతులకు అవగాహన ఉండాలి. పంట వ్యర్థాలు దుక్కిలో కుళ్లి సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుంది. రైతులు అనుసరిస్తున్న విధానాలతో నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. భూసార పరీక్షలు చేయించడం వల్ల రైతులకు తాము పండిస్తున్న పంటలకు సంబంధించి బహుళ ప్రయోజనాలు చేకూరుతాయి. భూసార పరీ క్షలు చేయించుకుని వాటి ఫలితాల ఆధారంగా పంటలు సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుంది. ప్రస్తుతం భూములు ఖాళీగా ఉన్నందున భూసార పరీక్షలకు సరైన సమయం. ప్రతి మూడేళ్లకోసారి భూసార పరీక్షలు చేయించుకోవాలి. మట్టి పరీక్షలు చేయించుకోవాలనుకునే రైతులు రైతుసేవా కేంద్రాలను లేదా నరసరావుపేట వ్యవసాయ మార్కెట్‌యార్డ్ కార్యాలయంలో భూసారపరీక్షా కేంద్రంలో సంప్రదించాలి.

**వ్యవసాయ శాఖ అధికారి వి.నరేంద్ర బాబు,
నరసరావుపేట మండలం**

పెదకూరపాడు ఎండిఓగా శరత్ బాబు

ప్రజాశక్తి - పెదకూరపాడు



పెదకూరపాడు మండ లాభివృద్ధి అధికారిగా ఈవో పీఆర్డి శరత్‌బాబు గురువారం ఎండిఓగా ఇన్చార్జి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎండిఓగా పని చేసిన ప్రభాకర్ మేడికొండూరు మండలానికి బదిలీ అయ్యారు. బదిలీ కావ డంతో శరత్ బాబు ఇంచార్జి బాధ్యతలు చేపట్టారు.

తీరిన ప్రజల దాహార్తి

ప్రజాశక్తి - దుర్గి

భానుడి భగభగల మధ్య దుర్గి మండలంలోని తేరాల గ్రామ ప్రజలు తీవ్రనీటి ఎద్దడికి ఎదుర్కొం టున్నారు. గ్రామ పంచా యతీలో ప్రభుత్వ నిధులు లేకపోవడంతో గ్రామ సర్పంచులు, మండల అ ధికారులు, గ్రామ సెక్రెటరీ, చేతులెత్తేయడంతో తేరాల గ్రామ ప్రజలు మాచర్లలోని కెసిపి యాజమాన్యం నీటి ఎద్దడి గురించి వివరించారు. స్పందించిన మాచర్ల కెసిపి యాజమాన్య సంస్థ తేరాలకు ట్రాక్టర్ల ద్వారా నీళ్ల ట్యాంకులు పంపి మంచినీటిని అందించడంతో ప్రజలు సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. నీటి ఎద్దడిపై మాచర్ల నియోజక వర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెంటనే స్పందించి గ్రామానికి మంచినీరు అందేలా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.







మంగళగిరిలో గోడ పత్రికను ఆవిష్కరించిన పట్టణ ఎస్సై, గుడ్ షెపర్టు కాన్వెంట్ ప్రతినిధులు , కాకానిలో గోడపత్రికను ఆవిస్కరిస్తున్న పోలీసులు, ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

బాలలతో పని చేయించడం చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి - మంగళగిరి

బాలలతో పనిచేయించడం చట్టరీత్యా నేరం అని పట్టణ సిఐ బి.రవీంద్రనాయక్ అన్నారు. బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సిస్టర్ విద్య ఆధ్వర్యంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ సందర్భంగా 14 సంవత్సరాలలోపు బాల బాలికలను ఏ పనిలో పెట్టుకోకూడదు ఎవరైనా షాపుల్లో, హోటళ్లలో గాని పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. సిస్టర్ విద్యా మాట్లాడుతూ స్కూల్స్ ప్రారంభోత్సవం సందర్భంగా బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం 14 సంవత్సరాల లోపు పిల్లలు పనిచేస్తూ కనిపించిన ఎడల బాలలు పనిచేసే వాతావరణము నుండి చదువుకునే స్థాయికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శి కె.రామారావు, గుడ్ షెఫర్డ్ ప్రతినిధి నేలటూరి నాగమణి, అత్తోట పోతురాజు, చర్మకారుల సంఘ ప్రెసిడెంట్ బుల్లా రాజారావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని

స్థాని పోలీస్ స్టేషన్‌లో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సిస్టర్ విద్యా ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గోడ పత్రికను ఎస్ఐ రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ, ఏఎస్ఐ వెంకటరావు, జ. ఇస్మాయెల్ మాట్లాడుతూ పిల్లలందరూ బడిలో ఉండాలి షాపుల్లో, హోటల్స్‌లో కాదు, అలా ఎవరైనా చేస్తూ ఉంటే గుర్తించి సంబంధిత అధికారులకు తెలియజేసి చిన్నారి బాలల బాల్యాన్ని కాపాడదామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ ప్రతినిధి బి.విజయలక్ష్మి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెదకాకానిలో ర్యాలీ..

బాలలతో పని చేయించడం చట్టరీత్యా నేరమని మండల అభివృద్ధి అధికారి ఆర్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కొప్పురావూరు అనమర్లపూడి గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ 14 సంవత్సరాలలోపు బాలలను ఏ పనిలో పెట్టుకొని పని చేయించిన చట్టారీత్యా నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎం.పీ.డీ.వో ఎం.నవ్రమత్, జూనియర్ అసిస్టెంట్ సిహెచ్. సారిక, కొప్పురావూరు హై స్కూల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, హెల్త్ వర్కర్స్, అంగన్వాడి వర్కర్స్, గ్రామ పెద్దలు, డ్వాక్రా మహిళలు, బాల పంచాయతీ బాలలు మరియు క్రాఫ్ సిబ్బంది మమత, జయరాజు బ్యూలా పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

బాలల చేత పనిచేయడం నేరమని తాడికొండ ఎంపీడీవో కె.సమతా వాణి అన్నారు. గురువారం ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండలంలోని పొన్నెకలు, రావెల, బేజాత్‌పురం, పాములపాడు, గరికపాడు, లచ్చన్న గుడిపూడి, దామరపల్లి ఫణిధరం గ్రామాలలో చైల్డ్ రైట్స్ అడ్వకేసీ ఫౌండేషన్ క్రాఫ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బాలలందరూ పాఠశాలలో ఉండే విధంగా చూడవలసిన బాధ్యత గ్రామ బాలల సంక్షేమ, రక్షణ కమిటీ చూడాలని పిలుపునిచ్చారు. పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక అసమానతలు, బాలల చట్టాలు పై అవగాహన లేకపోవడం వలన బాల కార్మికులు అవుతున్నారని, విద్య అవకాశాలు, పేదరికం నిర్మూలన , బాలల సంక్షేమ పథకాలు, బాలల రక్షణ యంత్రాంగాలు గురించి ఎక్కువ అవగాహన కార్యక్రమాలు చేసి బాల కార్మిక వ్యవస్థను అంతం చేయాలని కోరారు. సమావేశంలో క్రాఫ్ జిల్లా కో ఆర్డినేటర్ జి. వెంకట్ రావెల ఉప సర్పంచ్ బి. దేవి, పొన్నెకల్లు పంచాయితీ సెక్రటరీ, షేక్.మహమ్మద్ జానీ, మల్లేశ్వరి, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ స్వర్ణ లత, వెల్ఫేర్ అసిస్టెంట్, సజన, టీచర్లు జస్టినా, అనురాధ, అంగన్వాడీ వర్కర్స్ రాజ కుమారి, మస్తాన్ బీ, క్రాఫ్ సిబ్బంది బ్యూలా, మమత, జయరాజు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో సమతా వాణి





తెనాలిలో నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల, మంగళగిరిలో కేక్ కట్ చేస్తున్న కూటమి నాయకులు, తాడేపల్లిలో కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయలకులు

వాడవాడలా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయోత్సవాలు

ప్రజాశక్తి విలేకరులు

కూటమి ప్రభుత్వం ఏర్పటు ఏడాది అయిన సందర్భంగా వాడవాడలా టిడిపి, జనసేన. బిజెపి కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తెనాలిలో జరిగిన కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. మంగళగిరి నియోజకవర్గం సంబరాలు అంబరాన్ని అంటాయి. బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పెదకాకాని, తాడేపల్లి, కొల్లిపర తదితర గ్రామాల్లో కూటమి నేతలు కేక్‌లు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గుండిమెడలో మహిళలకు టిడిపి నాయకులు చీరలు పంపిణీ చేశారు.

తెనాలి : ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి అధికారాన్ని కట్టబెట్టారని, దానికి దీటుగా అభివఅద్ధి పదంలో తెనాలి నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండేలా తీర్చి దిద్దుతానని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం క్యాంపు కార్యాలయంలో ఆయన నాయకులు, కార్యకర్తలతో సమావేశ మయ్యారు. మంత్రి మాట్లాడుతూ తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమికి గతంలో ఎన్నడూ లేని మెజారిటీని ప్రజలు కట్టబెట్టా రన్నారు. ఈ సందర్భంగా మనోహర్‌ను పలువురు సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు దివ్వెల మధుబాబు, గోగిరెడ్డి మానసారెడ్డి, బండారు రవికాంత్, హరిదాసు గౌరీ శంకర్, పసుపులేటి మురళీకృష్ణ, ఉమ్మిశెట్టి హరికృష్ణ, బి.యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి : కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎంటిఎంసి అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, బిజెపి మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పి.ప్రసాద్, ఈ కార్యక్రమంలో రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, మండల, గ్రామ, వార్డు కూటమి నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

పెదకాకాని : ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వానికి సంవత్సరం పూర్తి అయిందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పిలుపుమేరకు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దర్శి భాస్కర్, ఆలపాటి ఉమామహేశ్వరరావు, మలినేని రుక్మిణి, బోయపాటి రామ్మోహన్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి : కూటమి ప్రభుత్వం ఏర్పడి గురువారం నాటికి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా తాడేపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి బాణాసంచా కాల్చి నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ధార దాసు, దొంతి రెడ్డి సాంబి రెడ్డి, ఐ.మురళి, ఎస్.కిరణ్, కె.బాపిరెడ్డి, బి.సాంబి రెడ్డి, ఎ.కుసుమ తదితరులు పాల్గొన్నారు.

కొల్లిపర : ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపిస్తుందని దుగ్గిరాలయార్డు మాజీ చైర్మన్ టిడిపి నాయకులు వంగ సాంబిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొల్లిపరలోని తెదేపా పార్టీ కార్యాలయంలో టిడిపి శ్రేణులు విజయోత్సవాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో గుడి బండి గోవర్ధన్‌రెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్సీ సెల్ నాయకులు కంచర్ల అమృత రాజు, కొల్లి కోటిరెడ్డి, రమేష్ రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ హిసాన్ రఫీ పాల్గొన్నారు.

పేద మహిళలకు చీరల పంపిణీ



తాడేపల్లి రూరల్ : గుండిమెడ గ్రామంలో 200మంది పేద మహిళ లకు గురువారం చీరల పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులు నిర్వహిం చారు. ముం దుగా టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ కార్యక్రమాన్ని నిర్వహించి, మహిళలకు, టిడిపి నాయ కులకు, కార్యకర్తలకు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి గుండిమడ గ్రామ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి నామతోటి రాంబాబు, టిడిపి సీనియర్ నాయకులు పటాన్ ఖాసింఖాన్, ఎస్సీ సెల్ నాయకులు బెజ్జం రామకృష్ణ, వీరాంజనేయ ప్రసాద్, సాంబశివరావు పాల్గొన్నారు.



దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

191వ రోజుకు దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మి కులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 191వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో షేక్ ఇమాంబి, ఉదయగిరి, రమణ, ఈ సారమ్మ, తుపాకుల. దుర్గాభవాని, ఎం. శివకుమారిలు కూర్చున్నారు. దీక్షలను కె.ఆదినారాయణ ప్రారంభించారు. యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ మాట్లాడుతూ కార్మికుల కుటుంబ సభ్యులకు సంబంధించిన వారు కూడా అనారోగ్యంతో చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, బి. సూర్యప్రకాష్ రావు, ఎం. ఆశీర్వాదం, షేక్ ఆరిఫ్, కె.హగ్గయ్య, ఎం.గురవయ్య, తుపాకుల నాగేశ్వరరావు, ఎ.రామారావు, వద్దెగంగాధర్, షేక్ సుభాని, రావూరి ఇజ్రాయిల్, తదితరులు పాల్గొన్నారు.



డ్రెయిన్లను పరిశీలిస్తున్న కమిషనర్

కల్వర్ట్‌ల వద్ద గ్రిల్స్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - గుంటూరు

నగరంలోని మేజర్ అవుట్‌ఫాల్ డ్రెయిన్లపై ఉన్న కల్వర్ట్‌ల వద్ద గ్రిల్స్ ఏర్పాటు చేసి, వ్యర్ధాలను ఎక్కడికక్కడ అడ్డుకొని తొలగించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్, ప్రజారోగ్యాధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ పండరీపురం, కృష్ణనగర్, బ్రాడీపేట, విద్యానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశు ధ్య పనులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీచేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్, ఇతర వ్యర్ధాలు డ్రైన్లలోకి రాకుండా మేజర్ డ్రైన్ల కల్వర్ట్‌ల వద్ద గ్రిల్స్ ఏర్పాటు చేయడం ద్వారా అడ్డుకోవాలన్నారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, డిఈఈ రమేష్‌బాబు, ఎస్ఎస్ఎన్‌విఎస్ ప్రసాద్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి - గుంటూరు



అన్న క్యాంటీన్లల్లో ఆహారం కోసం వచ్చే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని, అందుకు తగిన విధంగా క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా అక్షయ పాత్ర సిబ్బంది చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. కమిషనర్ గురువారం అమరావతి రోడ్డులోని అన్న క్యాంటీన్‌ని పరిశీలించి, టిఫిన్ చేసి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటిన్లను నోడల్ అధికారులు ప్రతిరోజూ పరిశీలించి, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే క్యాంటీన్లలో అందించే ఆహారంపై ప్రజలు తమ అభిప్రాయాలు తెలిపేలా ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయడం ద్వారా ప్రజలు తమ అభిప్రాయాలను తెలియచేయవచ్చన్నారు. క్యాంటీన్లలో లైట్లు, ట్యాప్‌ల రిపేర్ ఉంటే ఎప్పటికప్పుడు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

దేశాభివృద్ధికి మానవాభివృద్ధి సూచికలు కొలమానం

ప్రజాశక్తి - గుంటూరు

మానవాభివృద్ధి, సుస్థిర అభివృద్ధి, సమ్మిళిత అభివృద్ధి ఫలితాల ఆధారంగా మాత్రమే దేశం సాధించిన అభివృద్ధిని పరిగణించాలని, జిడిపి గణాంకాలు సరైన కొలమానం మాత్రం కాదని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. ' దేశాభివృద్ధికి అసలైన కొలమానం ఏమిటి' అనే అంశంపై బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో బుధవారం సాయంత్రం సదస్సు నిర్వహించారు. విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ నిర్వహించిన ఈ కార్యక్రమానికి మధ్యతరగతి ఫోరమ్ జిల్లా కన్వీనర్ వి.వి.కే.సురేష్ అధ్యక్షత వహించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ అక్షరాస్యత, ఆరోగ్యం, పౌష్టికాహారం, శిశు మరణాల రేటు వంటి పలు అంశాల ఆధారంగా యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ కార్యక్రమం (యు.ఎన్.డి.పి) 2025 సంవత్సర మానవాభివఅద్ధిని విశ్లేషించగా, మొత్తం193 ప్రపంచ దేశాల్లో భారత్ 130వ స్థానంలో నిలిచిందని అన్నారు. తీవ్ర ఆర్థిక వ్యత్యాసాలు, ఉపాధి కొరత



సదస్సులో మాట్లాడుతున్న కె.ఎస్.లక్ష్మణరావు

వంటి సమస్యల వల్ల దేశ ప్రజలందరికీ ఆర్థిక న్యాయం జరగడం లేదని అన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు రూ.80 కోట్ల మందికిపైగా ప్రజలు ఒక ప్రక్క ఆహార గింజలు సరఫరా చేస్తూ, మరో ప్రక్క పేదరికాన్ని 5 శాతానికి తగ్గించామనే వాస్తవ విరుద్ధమైన ప్రచారంతో ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. దేశ సంపద సృష్టికర్తలు కోట్లాది మంది శ్రామిక వర్గమేనని లక్ష్మణరావు తెలిపారు. టిజెపిఎస్ కాలేజి విశ్రాంత ప్రొఫెసర్ డి.ఎ.ఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కేవలం ఒక శాతం మంది ధనవంతులు మొత్తం దేశ సంపదలో 40 శాతం వాటాను చేజిక్కించుకోగా, దిగువనున్న 50 శాతం మంది ప్రజల వద్ద కేవలం 3 శాతం సంపద ఉంటే దీన్ని సమీకఅత అభివఅద్ధి అని ఎలా సమర్థించుకోగలమని అన్నారు.ప్రపంచ ఆకలి సూచి నివేదిక చూస్తే మొత్తం 125 దేశాల్లో మన దేశం 111వ స్థానంలో నిలిచిందని అన్నారు. రాజ్యాంగ పీఠికలోని సంపద పంపిణీ, ఆర్థిక న్యాయం వంటి ఉన్నత లక్ష్యాలను ప్రభుత్వాలు విస్మరించాయని అన్నారు. ఆర్వీఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి విశ్రాంత ప్రొఫెసర్ ఎమ్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కోట్లాది మంది ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే అభివఅద్ధికి నిజమైన సంకేతంగా చూడాలన్నారు. కానీ అధికధరలు, అత్యధిక శాతం పన్నులు, అస్థిరమైన ఉపాధి, భారీ అప్పులు, రూపాయి విలువ పతనం వంటి పెను సమస్యలకు ప్రభుత్వాల లోపభూయిష్టమైన విధానాలే కారణమన్నారు.ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం కన్వీనర్ ఎన్.భావన్నారాయణ, వివిధ సంస్థలు, సంఘాల తరపున విశ్రాంత ఇంజినీర్ జి.వెంకట్రావు, గూడవల్లి నాగేశ్వరరావు, అవధానుల హరి, సిహెచ్ కుమార్, ఎన్.సదాశివరావు, అబ్దుల్ సలీం, కె.నళినీకాంత్, ఎమ్.ఎ.చిస్టీ, కాపు శ్రీనివాస్,ఎ.వేణుగోపాల్, ఎమ్. రాజేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



విగ్రహాలను పరిశీలిస్తున్న బుద్ధ ప్రసాద్

కాటూరి శిల్పశాలను సందర్శించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అనేక కళాఖండాలతో ఆకట్టుకుంటున్న కాటూరి ఆర్ట్ గ్యాలరీని ఎథిక్స్ కమిటి చైర్మన్, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ బుధవారం సందర్శించారు. తొలుత శిల్పశాల వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వరరావు బుద్ధ ప్రసాద్ కు ఘన స్వాగతం పలికారు. కాటూరి శిల్పశాలలో ప్రదర్శనకు ఉంచిన అనేక కళాఖండాలను బుద్ధప్రసాద్ పరిశీలించారు. తెనాలి బండ్‌పై ఏర్పాటుచేసిన వెంకటప్పయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గున్న బుద్ధప్రసాద్ కాటూరి శిల్పశాలను సందర్శించారు. కాటూరి ఆర్ట్ గ్యాలరీలో రూపుదిద్దుకున్న శిల్పాలను చూసి మంత్ర ముగ్ధులయ్యారు. గ్యాలరీలో ఏర్పాటు చేసిన భారతమాత, జై జవాన్ విగ్రహాలకు పుష్పాలతో గౌరవించారు. ఇక్కడ రూపుదిద్దుకున్న అమరావతి పెడస్టల్ ఐరన్ స్క్రాప్ కళాఖండం తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, అమెరికన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లలో స్థానం లభించడం గర్వకారణన్నారు. ఇనుప వ్యర్థాలతో సఅష్టించిన కళాఖండాలు కాటూరి రవిచంద్ర చేతిలో రూపుదిద్దుకోవడం గ్యాలరీ శోభను మరింత ఇనుమడింప చేసిందన్నారు. శిల్పకళలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని అన్నారు. ఎంతో నైపుణ్యంతో రూపుదిద్దుకున్న కళాఖండాలు భావితరాలకు స్ఫూర్తికాగలవని ఆకాంక్షించారు.

డిఎస్సీ పరీక్షలకు 91.07 శాతం హాజరు

పల్నాడు డిఇఓ ఎల్.చంద్రకళ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మెగా డి.ఎస్.సి 2025 పరీక్షలు గురువారం నరసరావుపేట లోని 5 పరీక్షా కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎల్ చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏపి మెగా డి.ఎస్.సి-2025 ఉదయం సెషన్ -1 నందు 874 మంది అభ్యర్థులకు గాను 796 మంది(91.07 శాతం) మధ్యాహ్నం సెషన్ -2 నందు 77 మందికి గాను 61 మంది (79.22 శాతం) పరీక్షకు హాజరు అయ్యారని వివరించారు. మాస్ కాపీయింగ్‌కు ఎటువంటి అవకాశం లేకుండా అన్ని విధాలా చర్యలు చేపట్టామన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు ఆయా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

ఎపిడబ్ల్యూజెఎఫ్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి-తెనాలి



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గ ఎంపిక కార్య క్రమం జరిగింది. ఫెడరేషన్ జిల్లా నాయకులు కనపర్తి రత్నాకర్ ఆధ్వర్యంలో కొత్తపేట ఎన్జీవోస్ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో నూతన అధ్యక్ష, కార్యదర్శుల ఎంపికకు సభ్యులు ఆమోదం తెలిపారు. తెనాలి డివిజన్ అధ్యక్షులుగా ప్రజాశక్తి విలేకరి అంబటి శ్యామ్ సాగర్, కార్యదర్శిగా శరణ్య టివి కరెస్పాండెంట్ అచ్యుత సాంబశివరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వెటరన్ జర్నలిస్ట్ ఎస్.ఎస్ జహీర్, కోశాధికారిగా ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ షణ్ముఖరావు, కార్యవర్గ సభ్యులుగా గోపి నెట్వర్కింగ్ టివి అధినేత వెజెండ్ల భాస్కర్, సిటి కేబుల్ ఎడిటర్/రిపోర్టర్ చామర్తి వెంకట రవికుమార్, డి 1 న్యూస్ కరెస్పాండెంట్ సిహెచ్ చంద్రశేఖర్, ఆంధ్రప్రభ రిపోర్టర్ ఉన్నం ధవన భూషణరావు ఎంపికయ్యారు. సిటి న్యూస్ రిపోర్టర్ విష్ణుమొలకల లక్ష్మణరావు, ప్రైమ్-9 న్యూస్ రిపోర్టర్ మోతుకూరు నాగమల్లేశ్వరావు, రాజ్ న్యూస్ రిపోర్టర్ జవంగుల వెంకట సిద్దార్థ, మహా న్యూస్ రిపోర్టర్ శేషం ప్రదీప్ నూతన సభ్యత్వాలు పొందారు. 2023-2024 అధ్యక్ష కార్యదర్శి ల పదవీకాలం ముగియడంతో తెనాలి డివిజన్ నూతన కార్యవర్గ ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కనపర్తి రత్నాకర్ తెలిపారు.

గ్రంథాలయ ఉద్యమ సారధి వెంకటప్పయ్య

విగ్రహావిష్కరణ సభలో మంత్రి మనోహర్, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

ప్రజాశక్తి - తెనాలి

గ్రంథాలయ గాంధీగా పేరొందిన గ్రంథాలయోద్యమ పితామహులు వెలగ వెంకటప్పయ్య కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెనాలి బండ్‌పై గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలగా వెంకటప్పయ్య రాష్ట్రంలో గ్రంథాలయ ఉద్యమానికి సారధిగా నాలుగు దశాబ్దాల పని చేశారని, గుంటూరు జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాలను అభివృద్ధి పరిచారని పేర్కొన్నారు. గ్రంథాలయ పితామహుడిగా, పత్రికా సంపాదకుడిగా, సాహితీవేత్తగా ప్రముఖుల మన్ననలను పొందారన్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ వెంకటప్పయ్య తన జీవితమంతా గ్రంథాలయోధ్యమానికి దారపోశారని చెప్పారు. పుస్తక పఠనం, తెలుగు సాహిత్యం ప్రజలకు చేరువచేసిన వ్యక్తిని కొనియాడారు. గ్రంథాలయాల్లో చిన్న ఉద్యోగిగా చేరి స్వయంకృషితో ఎం.ఎ బాల సాహిత్యంలో పరిశోధన ద్వారా పిహెచ్‌డి పొందారని తెలిపారు. మరుగున పడిన రచనలు ముఖ్యంగా బాలల సాహిత్యంలో ఎందరో మహానుభావులు కృషిని సేకరించి పొందుపరచడం ఆయన వల్లే సాధ్యమైందన్నారు. గ్రంథాలయ విజ్ఞానంలో వెంకటప్పయ్య తాకని అంశం లేదన్నారు. 100కు పైగా పుస్తకాలు రచించి, ముఖ్యంగా గ్రంథాలయ విజ్ఞానానికి సంబంధించి వ్రాసిన గ్రంథాలు అత్యంత ప్రామాణికమైనవని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి, పలువురు సాహితీ ప్రియులు, వెంకటప్పయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ఆవిష్కరణలో మంత్రి మనోహర్, ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ తదితరులు



విద్యార్థులకు అక్షరాభ్యాసం చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సంధ్యారాణి

చిన్నారుల మనోవికాసానికి గురువు, తల్లిదండ్రుల పాత్ర కీలకం

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని సెయింట్ జోసెఫ్ సీబీఎస్ఈ పాఠశాలలో నూతనంగా పాఠశాలకు వచ్చి విద్యాభ్యాసాన్ని ప్రారంభించుచున్న నర్సరీ ఎల్కేజీ విద్యార్థులకు సెయింట్ జోసెఫ్ పాఠశాలలో గురువారం అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, కరస్పాండెంట్ సిస్టర్ జ్ఞానమ్మ , ఫాదర్ ధర్మరాజు గార్లు విద్యార్థులకు అక్షరాభ్యాసాన్ని చేయించి వారిని ఆశీర్వదించారు. తల్లిదండ్రులందరూ కూడా ఎంతో సంతోషించారు. ఇలాంటి కార్యక్రమాలు ఈరోజుల్లో చేయడం ఎంతో సంతోషంగా ఉందని వారి యొక్క ఆనందాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫాదర్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క సమగ్ర వికాసానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పాత్ర గురించి చక్కగా వివరించారు.

టెక్నాలజీ అందరికీ అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - గుంటూరు

పేదవారికీ, గ్రామీణ ప్రాంతాల వారికీ టెక్నాలజీ అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని, ఇది సామాజిక న్యాయానికి సంబంధించి కీలకమని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ సల్మాన్ అబ్దుల్ మోయిజ్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ అండ్ ఇన్ఫర్మాటిక్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో 'సెకండ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ నెట్‌వర్క్స్ అండ్ సాఫ్ట్ కంప్యూటింగ్' అనే అంశంపై మూడ్రోజుల పాటు జరిగే అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ సల్మాన్ అబ్దుల్ మోయిజ్ మాట్లాడుతూ వ్యక్తిగత డేటా ఎలా సురక్షితంగా నిల్వ చేయాలి.. ఎలా ఉపయోగించాలి అనే దానిపై నైతిక నిర్ణయాలు అవసరమన్నారు. దీనిని హెల్త్‌కేర్, ఫైనాన్స్, సోషల్ మీడియా వంటి రంగాల్లో అన్వయించవచ్చని అన్నారు. మిషన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అల్గారిథమ్స్‌లో పక్షపాతం లేకుండా ఉండేలా చూడాలన్నారు. ఈవిధానం ఉద్యోగ నియామకం, క్రెడిట్ స్కోరింగ్, న్యాయవ్యవస్థలలో ఇది ముఖ్యమైందన్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో నైతిక ప్రమాణాలు ఏర్పరచి, క్షమించరాని ప్రవర్తనలను నియంత్రించవచ్చని, పిల్లలు, యువత వాడే డిజిటల్ కంటెంట్‌లో బాధ్యతాయుతమైన నియంత్రణలు అవసరమన్నారు. హైదరాబాద్‌లోని టీసీఎస్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ బాలప్రసాద్ పెద్దిగారి మాట్లాడుతూ ట్రాఫిక్ పరిస్థితులు, జీపీఎస్ సమాచారం, రోడ్డు భద్రతను విశ్లేషించి తగిన నిర్ణయాలు తీసుకోవడంలో ఏజెంటిక్ ఏఐ కీలకంగా పనిచేస్తుందన్నారు.జ్ఞాపకాలు గుర్తుచేయడం, షెడ్యూల్ ప్లానింగ్, ఈమెయిళ్లకు స్పందించడం వంటి పనుల్లో సిరి, అలెక్సా లాంటి సహాయకులు ఏజెంటిక్ ఏఐతో పనిచేస్తుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టెక్ క్యూబ్స్ ఏఐ అండ్ కన్సల్టెంట్స సిఇఒ సునీల్‌కుమార్, వర్సిటీ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ డాక్టర్ డీ.విజయరాము, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రొఫెసర్ అబ్దుల్ మోయిజ్